ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని గ్రామాల్లో గురువారం రాఖీ పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అక్కాచెల్లెళ్లు తమ సోదరులకు రాఖీలు కట్టారు. పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు వేడుకల్లో పాల్గొన్నారు. అక్కాచెల్లెళ్లు, అన్నదమ్ముల రాకపోకలతో అన్ని గ్రామాల్లో సందడి నెలకొంది.

– సాక్షి నెట్‌వర్క్


తిరుమలగిరి : హైదరాబాద్‌లో ఎమ్మెల్యేకు రాఖీ కట్టిన మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్, తదితరులు


నాగారం : హైదరాబాద్‌లో ఎమ్మెల్యే కిషోర్‌కు రాఖీ కడుతున్న ఎంపీపీ కూరం మణి


భానుపురి : విద్యానగర్‌లో రాఖీ వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, తదితరులు


భానుపురి : 28వ వార్డులో దామోదర్‌రెడ్డికి రాఖీ కడుతున్న స్థానిక మహిళలు


తుంగతుర్తి : హైదరాబాద్‌లో ఎమ్మెల్యే కిషోర్‌కు రాఖీ కట్టిన ఎంపీపీ కవిత


అర్వపల్లి : కుంచమర్తిలో సోదరుడికి రాఖీ కడుతున్న ఎంపీపీ రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్


భానుపురి : సూర్యాపేట కొత్తబస్టాండ్ వద్ద ట్రాఫిక్ పోలీసుకు రాఖీ కడుతున్న మహిళ


నాగారం : మామిడిపల్లిలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి రాఖీ కడుతూ..


అర్వపల్లిలోని కేజీబీవీలో జెడ్పీటీసీ వీరప్రసాద్ యాదవ్‌కు రాఖీ కడుతున్న బాలికలు


నూతనకల్ : ఎస్‌ఐ నరేష్‌కు రాఖీ కడుతున్న ఎంపీటీసీ పన్నాల రమామల్లారెడ్డి


భానుపురి : సంతోషిమాత ఆలయంలో బంగారు రాఖీలు చూపుతున్న ఆలయ కమిటీ సభ్యులు

ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

భానుపురి : సంతోషిమాత అమ్మవారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. గురువారం శ్రీసంతోషి మాత జన్మదినం, రాఖీపౌర్ణమి పురస్కరించుకొని పట్టణంలోని సంతోషిమాత ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో భాగంగా దేవాలయ ప్రధాన అర్చకుడు ఇరువంటి శివరామకృష్ణ శర్మ తెల్లవారుజామున 108 కలశాలతో స్వామి వారికి అభిషేకం జరిపారు. దేవాలయ కమిటీ సభ్యుడు బ్రహ్మాండ్లపల్లి దేవిదత్తు అమ్మవారికి సమర్పించిన పట్టు వస్త్రాలు అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల సహకారంతో తయారు చేయించిన బంగారు ముత్యాల హారాన్ని, బంగారు రాఖీని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోద్రాల అశోక్ దంపతుల చేతుల మీదుగా అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య, మహా సంస్థానం కార్యనిర్వహణాధికారి ఎంఎల్‌ఆర్ గుప్తా, దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్తా, బ్రహ్మాండ్లపల్లి మురళీధర్, కోశాధికారి పాలవరపు రామమూర్తి, కొత్త మల్లికార్జున్, పబ్బా ప్రకాశ్‌రావు, గోపారపు రాజు తదితరులు పాల్గొన్నారు.


సంతోషిమాత ఆలయంలో హోమం వద్ద పూజలు చేస్తున్న ఎంపీ లింగయ్యయాదవ్

ప్రతి ఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలి

నూతనకల్ : సమాజంలో ప్రతి ఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలని మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన ముత్యాలమ్మ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలో గుడి నిర్మాణానికి సహకరించిన దాత వసంత–చంద్రయ్య దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం సత్యనారాయణగౌడ్, లింగాల రామచంద్రు, పసుల వెంకన్న, ఎర్రోజు కృష్ణమూర్తి, ఇరుగు శ్రీరాములు, పసుల అశోక్, లింగాల వెంకన్న, జలగం సీతారాములు, లింగయ్య, శ్రీనాథ్ పాల్గొన్నారు.


ఎర్రపహాడ్‌లోని ముత్యాలమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీ మంత్రి ఆర్డీఆర్

ఓటు నమోదుకు ప్రత్యేక క్యాంపెయిన్

నాగారం : 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ వి.బ్రహ్మయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 18ఏళ్లు నిండి కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకునే వారికి సెప్టెంబర్–2, 3 తేదీలలో గ్రామాల్లోని పోలింగ్ బూత్‌ల వద్ద ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే అక్టోబరు 1, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండే వారు కూడా ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ఆయనతో పాటు డీటీ షాహిన్‌బేగం, ఆర్ఐ లక్ష్మీనర్సింహారావు, సిబ్బంది ఉన్నారు.

కార్మికుల సంక్షేమానికి బీఆర్ఎస్ కృషి

తుంగతుర్తి : కార్మికుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని బీఆర్ఎస్‌కేవీ నియోజకవర్గ అధ్యక్షుడు గౌడిచర్ల సత్యనారాయణగౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే కార్మికులకు హక్కులు కల్పించబడ్డాయని అన్నారు. గత పాలకులు కార్మికులను విస్మరించారని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ కార్మికుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. శుక్రవారం తుంగతుర్తిలో జరిగే కార్మికుల ఆత్మీయ సమావేశాన్ని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్‌కేవీ నాయకులు శ్రీనివాస్, వెంకన్న, సోమేష్, మహేష్, రాజేష్, జనార్దన్, నాగయ్య, ముత్తయ్య, వీరస్వామి, రామచంద్రు, జయమ్మ, రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న గౌడిచర్ల సత్యనారాయణ

ఇద్దరి అవినీతిపై విచారణ చేపట్టాలి

భానుపురి : డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్‌తో పాటు మంత్రి జగదీష్‌రెడ్డి అవినీతిపైనా విచారణ చేపట్టాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిందన్నారు. కబ్జాదారుడికి పెద్ద హోదా కల్పించి ఒక్కసారిగా దొంగగా చిత్రీకరించే ప్రయత్నం చేయడంలో ఆంతర్యం అర్థం కావడం లేదని అన్నారు. ఇన్నాళ్లూ జానయ్య యాదవ్ అవినీతి మంత్రికి తెలియదా అని ప్రశ్నించారు. ఒకరు రాష్ట్రానికి, మరొకరు జిల్లాలో అవినీతికి పాల్పడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ముదిరెడ్డి రమణారెడ్డి, శనగాని రాంబాబు, నేరేళ్ల మధు, ప్రవీణ్, రాచకొండ దేవయ్య తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న పటేల్ రమేష్‌రెడ్డి

ప్రతి ఉద్యోగికి విరమణ తప్పనిసరి


విరమణ పొందినవారిని సన్మానిస్తున్న అన్నపూర్ణ

సూర్యాపేట : ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. గురువారం శానిటేషన్ సిబ్బంది భిక్షమ్మ, అక్కమ్మ, అంతమ్మల ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, సురేష్, గౌసుద్దీన్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

వట్టె జానయ్యపై కుట్రలు మానుకోవాలి

సూర్యాపేట రూరల్ : నల్లగొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్‌పై మంత్రి జగదీష్‌రెడ్డి కుట్రలు మానుకోవాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా యాదవ సంఘం నాయకుడు మూడుముంతల నాగరాజు అన్నారు. గురువారం వట్టె జానయ్య యాదవ్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి నిరంకుశంగా వ్యవహరిస్తే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని అన్నారు. జానయ్య యాదవ్‌పై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలన్నారు. జానయ్య యాదవ్, ఆయన కుటుంబ సభ్యులపై వేధింపులే కాకుండా మద్దతు ఇచ్చిన వాళ్లను కూడా వేధించడం, కేసులు నమోదు చేయడం సరికాదన్నారు. ఈ విషయంలో బహుజనులంతా ఏకమై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న యాదవ సంఘం నాయకులు

ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక


నియామకపత్రాన్ని అందజేస్తున్న శ్రీనివాస్

తుంగతుర్తి : తుంగతుర్తి మండల పరిధిలోని కేశవపురంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా మిర్యాల వేణు, ఉపాధ్యక్షుడిగా కుర్రం ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా మిట్టగడ్పుల మురళి, సంస్కృతిక కార్యదర్శిగా మిర్యాల శ్రీను, సంయుక్త కార్యదర్శులుగా మిర్యాల మహేందర్, మిట్టగడ్పుల లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులుగా సునీల్, ఎల్లయ్య, మైసయ్య, భద్రయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ కొండగడ్పుల శ్రీనివాస్ గ్రామకమిటీ సభ్యులకు నియామకపత్రాన్ని అందజేశారు.

రూ.30లక్షల చెక్కుల పంపిణీ

కోదాడరూరల్ : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో తీసుకున్న రుణాలను రైతులు సకాలంలో చెల్లించి, ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీ పొందాలని ఎర్రవరం పీఏసీఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు అన్నారు. ఎర్రవరం పీఏసీఎస్ సొసైటీలోని రైతులకు నాబార్డు నుంచి డెయిరీ, గొర్రెల యూనిట్లకు మంజూరైన రూ.30లక్షల రుణాల చెక్కులను గురువారం అందజేశారు. రైతులకు పంట రుణాలతో పాటు దీర్ఘకాలిక రుణాలు, విత్తనాలు, ఎరువులు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈఓ హుస్సేన్, గుగులోతు సైదా, సాజీ, బీమా, విజయ, చిలకమ్మ పాల్గొన్నారు.

పంటల సాగు లెక్క.. పక్కా!

- సాగుచేసిన పంటల వివరాలు సర్వే నంబర్ల వారీగా నమోదు
- తగ్గిన పంటల సాగు విస్తీర్ణం పెంచేందుకు అధికారుల ప్రణాళిక
- క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించి ట్యాబ్‌లో నమోదు చేస్తున్న ఏఈఓలు


నాగారంలో పంటల వివరాలను నమోదు చేస్తున్న వ్యవసాయశాఖ అధికారులు(ఫైల్)

నాగారం : మండలంలో పంటల నమోదు కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ అధికారులు ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. సర్వే నంబర్ల వారీగా ఎంతెంత విస్తీర్ణంలో ఏఏ పంటలను రైతులు సాగు చేశారనే సమాచారం పక్కాగా ఉండాలన్న రాష్ట్ర ప్రభుత్వ సూచనల ప్రకారం అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. ప్రజల ఆహార అవసరాల మేరకు పంటల సాగు అవుతుందా లేదా అనే సమాచారం తెలుసుకుంటున్నారు. సాగు తగ్గిన పంటలను ప్రోత్సహించాలన్న లక్ష్యంగా పనిచేస్తున్నారు. గ్రామాల్లో ఏఈఓలు నేరుగా పొలాల్లోకి వెళ్లి సర్వే నంబర్ల వారీగా పంటల విస్తీర్ణాన్ని నమోదు చేస్తున్నారు. ప్రత్యేకంగా రూపొందించిన ఏఈఓ ట్రాకర్ యాప్‌లో రైతుల వివరాలు, ఏ పంట, ఎంత సాగు విస్తీర్ణం, గ్రామం తదితర వివరాలు పొందుపరుస్తున్నారు.

నాగారం మండలంలో ఇలా..

ప్రస్తుత వానాకాలంలో నాగారం మండల పరిధిలో ఇప్పటివరకు రైతులు 27,000 ఎకరాల్లో వివిధ పంటలను సాగుచేస్తున్నారు. అందులో ఎక్కువ భాగం వరిని 19,000 ఎకరాల్లో సాగు చేయగా పత్తిని 4700 ఎకరాల్లో, ఇతర పంటలను 3300 ఎకరాల్లో సాగుచేశారు. మండలంలోని మూడు వ్యవసాయ క్లస్టర్ల పరిధిలో జూన్‌లో వానాకాలం సీజన్ ప్రారంభమై రైతులు పత్తి విత్తనాలను నాటిన వెంటనే పంటల నమోదు ప్రక్రియను అధికారులు ప్రారంభించారు.

పంటల వివరాల నమోదు ఇలా..

ప్రతి రైతు వ్యవసాయ క్షేత్రానికి వ్యవసాయ విస్తరణ అధికారులు వెళ్తున్నారు. అక్కడ ఆ రైతు ఏఏ సర్వే నంబర్ల భూమిలో ఏఏ పంటలు, ఎంత విస్తీర్ణంలో సాగు చేశారు, రైతు పేరు, ఊరు, భూమి, బోరుబావులా, సాగునీటి సౌకర్యం ఉందా అనే వివరాలను నమోదు చేస్తున్నారు. వివరాలను ట్యాబ్‌లో నమోదు చేసి క్షేత్రస్థాయిలో తీసిన ఫొటోలను రాష్ట్ర వ్యవసాయశాఖ కమిషనర్ కార్యాలయానికి పంపిస్తున్నారు. దీని ద్వారా పంటల దిగుబడి ఎంత వస్తుందో అంచనా వేసి అందుకు తగ్గట్లుగా మార్కెట్ సౌకర్యం కల్పించడంలో ఇబ్బందులు తలెత్తకుండా ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది.

పంటల నమోదు పూర్తి కావొచ్చింది



మండలంలో వానాకాలం పంటల సాగు వివరాల నమోదు దాదాపు పూర్తి కావొచ్చింది. పత్తి పంటల నమోదు ఇప్పటికే పూర్తయింది. వరి పంటల వివరాల నమోదు కూడా 80శాతం పూర్తయింది. త్వరలో మిగతా వివరాలు కూడా పూర్తి చేస్తాం.

– పెందోట గణేష్, ఏఓ, నాగారం

కానరాని సూచిక బోర్డులు

- ముళ్లకంపతో మూసుకుపోయిన పలు గ్రామాల రహదారులు
- ప్రమాదాలకు కారణమవుతున్న మూలమలుపులు
- హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు


చివ్వెంల నుంచి పాండ్యానాయక్ తండా వెళ్లే దారిలో ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు

చివ్వెంల : మండలంలోని పలు ప్రధాన రహదారుల వెంట సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో మూలమలుపుల వద్ద ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. చివ్వెంల మండలంలోని ఆయా గ్రామాలకు వెళ్లే రహదారులు సూచిక బోర్డులు లేక ప్రమాదకరంగా మారాయి. రద్దీగా ఉండే సూర్యాపేట–ఖమ్మం రహదారిపై మండల కేంద్ర శివారులో మలుపులు అధికంగా ఉండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. చివ్వెంల మండల కేంద్రం నుంచి పాండ్యానాయక్ తండాకు వెళ్లే దారిలో ఉన్న మలుపు ప్రమాదకరంగా మారింది. అయినా సూచిక బోర్డులు ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పైగా ఆయా గ్రామాలకు వెళ్లే రహదారులకు ఇరువైపులా ముళ్లచెట్లు పెరిగి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. పిల్లలజెగ్గుతండా నుంచి బద్యాతండా మీదుగా వట్టిఖమ్మంపహాడ్ వెళ్లే దారిలో రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు పెరగడంతో సమస్య మరింత తీవ్రంగా మారుతోంది. అధికారులు ఇప్పటికైనా స్పందించి రోడ్ల వెంబడి ప్రమాదకరంగా పెరిగిన కంపచెట్లు తొలగించాలని, మూల మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

త్వరలో పనులు చేపడుతాం

సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. నూతనంగా వేసిన రోడ్లకు సౌకర్యాలు కల్పించాం. పాత రోడ్లపై సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తాం. త్వరలో సమస్యను పరిష్కరిస్తాం.

– ధరావతు లింగానాయక్, పీఆర్‌ఏఈ


పిల్లలజెగ్గుతండా నుంచి వట్టిఖమ్మంపహాడ్ వెళ్లే దారిలో ముళ్లకంపతో మూసుకుపోయిన దారి


పాశ్యానాయక్ తండా నుంచి సూర్యాతండాకు వెళ్లే రహదారికి ఇరువైపులా ఉన్న కంపచెట్లు

పండుగలు సంప్రదాయానికి ప్రతీక

కోదాడ : గ్రామ దేవతల పండుగలు తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక అని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం పట్టణ పరిధిలోని శ్రీరంగాపురంలో జరిగిన బొడ్రాయి (నాభిశిల) ప్రతిష్ఠాపనోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలంతా ఐక్యంగా ఉండి ఇలాంటి ఉత్సవాలు నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో భక్తులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

పూజల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్..

కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష స్వగ్రామమైన శ్రీరంగాపురంలో నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవంలో ఆమె పాల్గొన్నారు. బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పోరాటాలతో సమస్యలకు పరిష్కారం

కోదాడ : పోరాటాలతో కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని సీఐటీయూ జిల్లా కోశాధికారి కోటగిరి వెంకటనారాయణ అన్నారు. గురువారం కోదాడలో జరిగిన హమాలీ కార్మికుల సమావేశంలో మాట్లాడారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలీల వేతనాలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముత్యాలు పాల్గొన్నారు.

హైవేపై ఇసుక తొలగింపు


రోడ్డుపై ఇసుకను తొలగిస్తున్న కూలీలు

సాక్షి ఎఫెక్ట్..

అర్వపల్లి : సూర్యాపేట –జనగామ 365బీ, నకిరేకల్–తానంచర్ల 365 జాతీయ రహదారులపై రోజురోజుకూ ఇసుక పేరుకుపోతుండటంతో ప్రమాదాలు ఎక్కువవుతున్నాయి. ఈ విషయమై సాక్షిలో ఆదమరిచారా..జారి పడతారు ! శీర్షికన ప్రచురితమైన కథనానికి రోడ్డు నిర్మాణ కంపెనీ కాంట్రాక్టర్లు స్పందించారు. తొలుత సూర్యాపేట–జనగామ 365బీ జాతీయ రహదారిపై అర్వపల్లిలో పోలీస్‌స్టేషన్ రోడ్డు నందు పేరుకుపోయిన ఇసుకను తొలగించే పనులు చేపట్టారు. రోడ్డుకు రెండువైపులా శుభ్రం చేయిస్తున్నారు.

మైక్‌సెట్ బహూకరణ

మద్దిరాల : మండల పరిధిలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వల్లపు బ్రదర్స్ కళింగం, శ్రీనివాస్‌లు వారి తల్లి వల్లపు లచ్చమ్మ జ్ఞాపకార్థం రూ.26వేల విలువగల మైక్ సెట్‌ను గురువారం బహూకరించారు. ఈ సందర్భంగా వల్లపు బ్రదర్స్‌కు అర్చకులు కృతజ్ఞతలు తెలియజేశారు.


దేవాలయానికి మైక్‌సెట్ బహూకరిస్తున్న దాత

క్లుప్తంగా

బదిలీలకు రీషెడ్యూల్ ప్రకటించాలి

తిరుమలగిరి : ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలకు రీషెడ్యూల్ ప్రకటించాలని టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు సీహెచ్. సోమయ్య కోరారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లపై కోర్టు స్టేను తొలగించినందున వెంటనే రీ షెడ్యూల్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లలో పారదర్శకత పాటించాలని, ఎన్నికల షెడ్యూల్ కన్నా ముందే బదిలీలు జరపాలని కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

పశువులకు టీకాలు

అర్వపల్లి : మండల పరిధిలోని కోడూరులో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమం గురువారం రెండో రోజు కొనసాగింది. రైతులు ప్రతి ఏటా ఈ టీకాలను తప్పనిసరిగా వేయించాలని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ బి. అర్జున్, వీఎల్‌ఓ కేఎస్ఎస్ పద్మ, సిబ్బంది నాగరాజు, భవిత్, ఆల్దాస్ లింగయ్య, రైతులు పాల్గొన్నారు.

గ్యాస్ ధరలు తగ్గించడం హర్షణీయం

నాగారం : మహిళలకు రక్షా బంధన్ కానుకగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వంట గ్యాస్ సిలిండర్‌పై రూ.200 తగ్గించడం హర్షణీయమని బీజేవైఎం మండల నాయకుడు అనంతుల సోమేష్‌గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్యాస్ ధరలు తగ్గడంతో దేశవ్యాప్తంగా 100 కోట్ల మందికి, ఉజ్వల లబ్ధిదారులకు 400 రూపాయల అదనపు ప్రయోజనం కలుగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఆయనతో పాటు బీజేవైఎం నాయకులు ఉన్నారు.

మాజీ సర్పంచ్ మృతి


లక్ష్మమ్మ(ఫైల్)

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకురాలు, స్వాతంత్ర్య సమరయోధురాలు, మాజీ సర్పంచ్ ధనియాకుల లక్ష్మమ్మ(82) అనారోగ్యంతో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. ఆమె మృతి పట్ల సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, మడ్డి అంజిబాబు తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

లక్ష్మమ్మ మృతి తీరని లోటు


నివాళులర్పిస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి : సీపీఎం సీనియర్ నాయకురాలు, నాగులపాటి అన్నారం మాజీ సర్పంచ్ ధనియాకుల లక్ష్మమ్మ మరణం పార్టీకి తీరని లోటని పార్టీ జిల్లా కార్యదర్శి నాగర్జునరెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో లక్ష్మమ్మ గుండెపోటుతో మృతి చెందగా, జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పెన్‌పహాడ్ మండలం నాగులపాటి అన్నారం గ్రామంలో భూస్వాములకు, పెత్తందారులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లో భర్త గురువయ్యతోపాటు లక్ష్మమ్మ పోరాటం చేశారని అన్నారు. ధనియాకుల లక్ష్మమ్మ సర్పంచ్‌గా గ్రామానికి ఎన్నో సేవలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరి రావు, మట్టిపెల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు వీరబోయిన రవి, సీపీఎం సీనియర్ నాయకులు చెరుకు సత్యం, వల్లపుదాసు సాయికుమార్, షేక్ జహంగీర్, వెలుగు మధు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ బలోపేతానికి కృషి చేయాలి

నూతనకల్ : ఎన్ఎస్‌యూఐ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని మండల ఎన్ఎస్‌యూ కో ఆర్డినేటర్ మరికంటి అశోక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని వెంకెపల్లి, అల్లునూరు గ్రామాల్లో ఎన్ఎస్‌యూఐ నూతన కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యువత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేసి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలని కోరారు. అనంతరం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తొనుకునూరి సైదులు, బంటి బద్రి, కుంట చంద్రారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నూతన కార్యవర్గ సభ్యులు